A1TV NEWS

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

APTEL 2023/16425

సంచిక :01 సంపుటి : 81 మంగళవారం సెప్టెంబర్ 26- 2023 పేజీలు 4. వెల :4 /

# మారుతున్న లెక్కలు నేరుగా రంగంలోకి సీఎం జగన్.

ఆంధ్ర ప్రగతి అమరావతి సెప్టెంబర్ 25:

ఏపీలో రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. చంద్రబాబు అరెస్ట్ అనంతరం జనసేనతో టిడిపి పొత్తు తో ఇప్పుడు రాజకీయ పరిణామాలు మరింత ఉత్కంఠతను పెంచుతున్నాయి. ఈ సమయంలోనే ముఖ్యమంత్రి జగన్ తన ఎన్నికల వ్యూహాలకు పదును పెడుతున్నారు. మరోసారి అధికారంలోకి రావాలనే ఉద్దేశంతో సీఎం జగన్ మరోసారి ప్రజల్లోకి వెళ్లాలని నిర్ణయించారు. ప్రజాశీర్వాదం పొందేందుకు ప్రజలతో మమేకం కానున్నారు. కార్యాకర్తలతో సమావేశాలు..అభ్యర్దుల ప్రకటనకు సిద్దం అవుతున్నారు. ఇక, ప్రతిపక్షాలను ప్రజల మధ్యే టార్గెట్ చేసేందుకు డిసైడ్ అయ్యారు.

ముఖ్యమంత్రి జగన్ మరోసారి ప్రజల్లోకి వెళ్లాలని నిర్ణయించారు. సుదీర్ఘ పాదయాత్ర ద్వారా ప్రజల్లోనే ఉంటూ ముఖ్యమంత్రి అయిన జగన్..మరోసారి తనను ఆశీర్వదించమంటూ ప్రజల్లోకి వెళ్లేందుకు నిర్ణయం తీసుకున్నారు. చంద్రబాబు అరెస్ట్ తో ప్రతిపక్షాలు ప్రభుత్వంపైన ఆరోపణలు చేస్తున్నాయి. అదే సమయంలో చంద్రబాబు అరెస్ట్ తో టీడీపీలో నెలకొన్న గందరగోళ పరిస్థితులను పూర్తిగా అనుకూలంగా మలచు కోవాలని వైసీపీ భావిస్తోంది. అయితే, చంద్రబాబు అవినీతి చేసి అరెస్ట్ అయ్యారని..ఇందులో రాజకీయ ప్రమేయం లేదని అసెంబ్లీ వేదికగా ప్రజలకు చెప్పేందుకు సిద్దమయ్యారు. ఈ సమయంలోనే.. ఎన్నికలకు పార్టీని సమాయత్తం చేసేందుకు సీఎం సిద్దమయ్యారు.

ముఖ్యమంత్రి జగన్ వచ్చ నెల నుంచి ఇక ప్రజల మధ్యనే ఉండనున్నారు. ప్రజాశీర్వాద యాత్ర పేరుతో ప్రజల మద్దతు పెంచుకొనే ప్రయత్నాలుప్రారంభిస్తున్నారు. ఎన్ని పార్టీలు కలిసి వచ్చినా తాను ప్రజలనే నమ్ముకున్నానని పలు సభల్లో సీఎం జగన్ చెబుతూ వచ్చారు. తనకు ఎటువంటి పొత్తులు ఉండవని తేల్చి చెప్పారు. ఈ క్రమంలో వై నాట్ 175 నినాదంతో ఎన్నికల సమరానికి సిద్దమయ్యారు. ఇప్పటికే సర్వేల ద్వారా నియోజకవర్గాల వారీగా అభ్యర్దుల లెక్కలతో సిద్దమయ్యారు. జిల్లాల పర్యటన వేళ నేరుగా నియోజకవర్గాల్లో పార్టీ నేతలు..కార్యాకర్తలతో సీఎం జగన్ సమావేశం కానున్నారు. అక్కడి ప్రాంతీయ - సామాజిక సమీకరణాలు..ప్రత్యర్ది పార్టీల ఆశావాహులు...అక్కడి స్థానిక పరిస్థితులను పార్టీ నేతలతో చర్చించి..వారికి దిశా నిర్దేశం చేయనున్నారు.

ప్రత్యర్ది పార్టీలే టార్గెట్:ఇక, వైసీపీ బలహీనంగా ఉన్న నియోజకవర్గాల పైన ప్రత్యేకంగా ఫోకస్ చేయనున్నారు. అక్కడ ఎన్నికల్లోగా చేపట్టాల్సిన కార్యాచరణను సూచించనున్నారు. క్షేత్ర స్థాయిలో సేకరించిన పూర్తి సమాచారంతో.. ఆపరేషన్ అపోజీషన్ టార్గెట్ గా జిల్లాల పర్యటనకు సీఎం జగన్ సిద్దం అవుతున్నారు. ఎంపిక చేసిన ప్రాంతాల్లో సభలో పాల్గొనున్నారు. అదే విధంగగా పాలనా పరంగానూ సంక్షేమ



పథకాల ను మరింత మందికి విస్తరించే విధంగా నిర్ణయాలు అమలు చేస్తున్నారు. తొలి నుంచి నమ్ముకున్న ఓట్ బ్యాంక్ ను మరిం సుస్థిరం చేసుకొనే ఆలోచనలకు పదును పెడుతున్నారు. ప్రతిపక్షం ప్రస్తుతం పరిస్థితుల నుంచి కోలుకొనే సమయంలోనే పూర్తిగా పై చేయి సాధించి..ప్రజల మద్దతు పొందుతూ..పార్టీని ఎన్నికలకు సిద్దం చేయటమే లక్ష్యంగా ముఖ్యమంత్రి కార్యాచరణ సిద్దం చేస్తున్నట్లు సమాచారం



## చంద్రబాబు సింహంలా బయటకోస్తారు.

ఆంధ్ర ప్రగతి రాజమండ్రి సెప్టెంబర్ 25:

సింహం లాంటి చంద్రబాబును అక్రమంగా జైల్లో పెట్టించారు. ఇకపై ఆయన ప్రజల కోసం మరింత కసిగా పనిచేస్తారని చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి తెలిపారు. మా కుటుంబానికి ప్రజల సొమ్ము తినాల్సిన అవసరం లేదన్నారు. ప్రజల సొమ్ముకు ఆశపడితే ఎలా వచ్చిన సొమ్ము అలాగే పోతుందన్నారు. చంద్రబాబు ప్రజల మనిషి అని భువనేశ్వరి అన్నారు. జగ్గంపేట దీక్షా శిబిరంలో ఆమె ప్రజలనుద్దేశించి మాట్లాడారు. చంద్రబాబు ఏం తప్పు చేశారని జైల్లో పెట్టారని ప్రశ్నించారు. మా కుటుంబానికి ప్రజల డబ్బు అవసరం లేదన్నారు. హెరిటేజ్‌లో 2 శాతం అమ్మినా రూ.400 కోట్లు వస్తాయని తెలిపారు. మానవుడే దేవుడని ఎన్టీఆర్ నమ్మారని, ఆ మార్గంలోనే మేము పెరిగామన్నారు.



## ఇలాంటి అరెస్టు ఎన్నడూ చూడలేదు.

ఆంధ్రప్రగతి రాజమండ్రి సెప్టెంబర్ 25:

ప్రజాస్వామ్య చరిత్రలో చంద్రబాబు నాయుడు అరెస్టు లాంటి కేసు ఎక్కడ ఆంధ్రప్రదేశ్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు అచ్చంనాయుడు అన్నారు. రాజమహేంద్రవరం సెంట్రల్ జైలులో ఉన్న చంద్రబాబును సోమవారం ఆయన సతీమణి భువనేశ్వరి, కోడలు బ్రాహ్మణి, టీడీపీ అధ్యక్షుడు అచ్చెన్నాయుడు, ప్రత్తిపాటి పుల్లారావు ములాఖత్ ద్వారా కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా అచ్చెన్నాయుడు మాట్లాడుతూ.. కనీస ఆధారాలు లేకుండా టీడీపీ అధినేత చంద్రబాబుపై కేసు పెట్టారని మండిపడ్డారు. చంద్రబాబును తప్పుడు కేసులో ఇరికించి జైలులో పెట్టారన్నారు. చంద్రబాబుతో ములాఖత్ అనంతరం జైలు బయటకు వచ్చిన అచ్చెన్నాయుడు మాట్లాడుతూ.. ఏదైనా కేసుపెట్టాలంటే కనీస ఆధారాలు ఉండాలని, కానీ ఈ కేసులో ప్రాథమిక ఆధారాలు లేకుండా అరెస్టు చేశారని విమర్శించారు. ప్రజలకు వాస్తవాలు చెప్పడం లేదని, చంద్రబాబును రెండ్రోజుల పాటు ప్రశ్నించారని. ఏమైనా ఆధారాలు దొరికాయా? అంటే అధికారుల వద్ద సమాధానం లేదన్నారు. సీఐడీ అధికారుల విచారణలో చంద్రబాబుకు 33 పనికిమాలిన ప్రశ్నలు వేశారని తెలిపారు. నేటికి 16 రోజులు గడిచినా కేసులో చిన్న ఆధారం కూడా లేదని చెప్పారు. దేశరాజకీయాల్లో చక్రం తిప్పిన నాయకుడిపై ఏపీ ప్రభుత్వం అక్రమంగా కేసు పెట్టిందన్నారు.





## ఆరునెలల్లో దండుపాళ్యం గ్యాంగ్ చాప్టర్ క్లోజ్.

ఆంధ్ర ప్రగతి న్యూఢిల్లీ సెప్టెంబర్ 25:

ఏపీలో ముందస్తు ఎన్నికలొస్తే మూడు నెలలు, షెడ్యూల్ ప్రకారం జరిగితే ఆరునెలల్లో సైకో జగన్ దండుపాళ్యం గ్యాంగ్ చాప్టర్ క్లోజ్ అవబోతోందని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సెటైర్లు వేశారు.

ఆరునెలల్లో దండుపాళ్యం గ్యాంగ్ చాప్టర్ క్లోజ్

ఏపీలో ముందస్తు ఎన్నికలొస్తే మూడు నెలలు, షెడ్యూల్ ప్రకారం జరిగితే ఆరునెలల్లో సైకో జగన్ దండుపాళ్యం గ్యాంగ్ చాప్టర్ క్లోజ్ అవబోతోందని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సెటైర్లు వేశారు. సోమవారం నాడు ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ..“మహా నియంతలే మట్టిలో కలిసిపోయారు, నువ్వెంత?.నీ అధికార మదం ఎంత సైకో జగన్?. ఐటీ ఉద్యోగుల ర్యాలీని అడ్డుకునేందుకు రాష్ట్ర సరిహద్దులో యుద్ధవాతావరణం సృష్టించావు. అంగన్వాడీ వర్కర్స్ తమ న్యాయమైన డిమాండ్లు నెరవేర్చాలని కోరితే, మహిళలు అని చూడకుండా రాష్ట్రవ్యాప్తంగా నిర్బంధం అమలు చేశావు. చంద్రబాబు అక్రమ అరెస్టుపై శాంతియుతంగా నిరసనలు తెలుపుతున్న తెలుగుదేశం శ్రేణులపై ఉక్కుపాదం మోపుతున్నావు. ప్రభుత్వ అరాచక విధానాలు ప్రశ్నిస్తే దౌర్జన్యం, నిలదీస్తే నిర్బంధం. ప్రజాతిరుగుబాటుని అణిచివేస్తే, అధికమవుతుంది. నీ అరాచక పాలన అంతం ఖాయం. ఖాకీలని అడ్డుపెట్టుకుని ఇంకెన్నాళ్లీ ఫ్యాక్షన్ స్వామ్యం సైకో జగన్!” అని నారా లోకేష్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

# 14 నుంచి 58కి చేరుకుంటాం

## -: అసెంబ్లీలో జగన్‌కు రోజా సెల్యూట్

కసాయిని గొర్రె నమ్ముతుందేమో కానీ ఇక ఆంధ్రప్రదేశ్ ప్రజలు చంద్రబాబును మాత్రం నమ్మరని మంత్రి రోజా అన్నారు. మహిళా సాధికారతపై అసెంబ్లీలో స్వల్పకాలిక చర్చ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... వాలంటీర్ వ్యవస్థతో మహిళలకు జగన్ అనేక పథకాలు తీసుకు వచ్చారన్నారు. ఆడపిల్లల కష్టాలు జగన్‌కు తెలుసునన్నారు. నాలుగున్నరేళ్లుగా ప్రతి ఆడబిడ్డ కన్నీళ్లు తుడిచారని చెప్పారు. చంద్రబాబుకు పబ్లిసిటీ పిచ్చి ఎక్కువ అని, ఆయనది బోగస్ ఆలోచన అన్నారు. చంద్రబాబు చీటర్ అయితే, జగన్ లీడర్ అన్నారు.

అరెస్ట్ చేస్తారని ఢిల్లీలో దాక్కున్న లోకేశ్‌కు, జైల్లో ఉన్న చంద్రబాబుకు, అసెంబ్లీలో తొడగొట్టిన బాలకృష్ణకు ఒకటే చెబుతున్నానని, జగన్ ఈ నాలుగేళ్లలో అమలు చేసిన పథకాలు 14 ఏళ్ళు సీఎంగా ఉన్న చంద్రబాబు ఎప్పుడైనా చేశారా? అని ప్రశ్నించారు. పసుపు జెండా, ఎర్రజెండా లేదా ఏ జెండా పట్టుకున్న వారైనా జగన్‌లా మహిళా అజెండాతో పనిచేసే వారిని చూపించాలని సవాల్ చేశారు. ప్రతిపక్ష టీడీపీ పనికిరాని పార్టీ అన్నారు.జగన్‌ను ఇంటికి పంపిస్తామన్న వ్యక్తి జైలుకు వెళ్లాడని, భయం ఎలా ఉంటుందో జగన్‌కు పరిచయం చేస్తానని చెప్పిన లోకేశ్ భయపడి ఢిల్లీకి పారిపోయాడని ఎద్దేవా చేశారు.



జగన్‌ను ఇంటికి పంపించడం, పార్టీ లేకుండా చేయడం వారి వల్ల కాదన్నారు. జగనన్నకు ఒంట్లో భయముండదు.. ఒంట్లో బెదురుండదు... మిమ్మల్ని కొట్టే దాంట్లో (ఎన్నికల్లో ఓడించడం) తిరుగుండదు.. అర్థమైందా రాజా! అని రజనీకాంత్ సినిమా డైలాగ్ చెప్పారు. బాలకృష్ణ, పవన్ కల్యాణ్, లోకేశ్ కలిసినా, ట్వంటి24లో జగనన్న వన్స్ మోర్.. టీడీపీ నో మోర్, జనసేన పరార్ అన్నారు.ప్రస్తుతం తాము 14 మంది మహిళా ఎమ్మెల్యేలం ఉన్నామని, మహిళా రిజర్వేషన్ బిల్లు వచ్చాక 58కి చేరుకుంటామన్నారు. మహిళల గురించి చర్చ జరుగుతుంటే టీడీపీ సభలో లేకపోవడం సరికాదని, వారికి మహిళల పట్ల ఉన్న చిత్తశుద్ధిని ఇది తెలియజేస్తోందన్నారు. వారు మహిళా వ్యతిరేకులు అన్నారు. బయట మహిళలను ఉద్ధరిస్తామని చెబుతారని, కానీ అసెంబ్లీలో మహిళల కోసం చర్చ సాగుతుంటే రాలేదన్నారు. మహిళా రిజర్వేషన్ కు మద్దతు తెలిపిన జగన్‌కు రోజా అసెంబ్లీ సాక్షిగా సెల్యూట్ చేశారు. మద్దతు తెలిపిన మిగతా సభ్యులకు నమస్కారం పెడుతూ ధన్యవాదాలు తెలిపారు

# జగనన్నకు చెబుదాం స్పందన విజ్ఞప్తులను పరిష్కరించండి.

-సంబంధిత అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్.



నంద్యాల, సెప్టెంబర్ 25:
జగనన్నకు చెబుదాం - స్పందన విజ్ఞప్తులపై వెంటనే స్పందించి అర్జీదారులు సంతృప్తి చెందేస్థాయిలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ సంబంధిత ధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని వైఎస్సార్ సెంటినరీ హాలులో ప్రజా ఫిర్యాదుల స్వీకరణ స్పందన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జిల్లాలోని వివిధ నలమూలల నుండి వచ్చిన అర్జీ దారాల నుండి విజ్ఞప్తులు స్వీకరించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్ మాట్లాడుతూ జగనన్నకు చెబుదాం - స్పందన కార్యక్రమం ద్వారా స్వీకరించిన ఫిర్యాదులపై వెంటనే స్పందించి అర్జీదారులు సంతృప్తి చెందేస్థాయిలో నిర్దేశిత గడువులోగా వేగవంతంగా పరిష్కరించాలని అధికారులను సూచించారు. గ్రాస్ ఎన్రోల్మెంట్ సర్వే కి సంబంధించి ఓపెన్ స్కూల్ లలో వయసుతో నిమిత్తం లేకుండా కేవలం వంద రూపాయలు రిజిస్ట్రేషన్ ఫీజు తో అడ్మిషన్ అయ్యే అవకాశం ఉందని.... ఈ మేరకు గుర్తించిన వారిని చేర్పించాలన్నారు. ఇంటర్మీడియట్ ఫెయిల్ అయిన 573 మంది విద్యార్థులకు సంబంధించి యాక్షన్ ప్లాన్ తయారు చేయాలని డివిఈఓను కలెక్టర్ ఆదేశించారు. గడప గడపకు మన ప్రభుత్వం ద్వారా మంజూరు చేసిన పనులకు సంబంధించిన బిల్లులను వెంటనే అప్లోడ్ చేస్తే నిధులు విడుదల చేస్తామన్నారు.

జగనన్నకు చెబుదాం 24 గంటల్లో పరిష్కరించాల్సిన ఆరు సమస్యలు ఉన్నాయని వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. గ్రామాలు, మున్సిపాలిటీలలో ఎక్కడ చూసినా పారిశుధ్యం స్పష్టంగా కనిపిస్తోందని సంబంధిత ఈఓఆర్డీలు, క్లాప్ మిత్ర, పారిశుద్ధ సిబ్బంది తగు పారిశుధ్య చర్యలు తీసుకునేలా తగు చర్యలు తీసుకోవాలని డిపిఓ, మున్సిపల్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఆరోగ్య సురక్ష సర్వేపై కలెక్టర్ ఆరా తీస్తూ వాలంటీర్, ఏఎన్ఎం సర్వే విడివిడిగా చేపట్టి తీసుకోవాల్సిన ఏర్పాట్లు, జాగ్రత్తలను పరిగణలోకి తీసుకొని ఈనెల 30వ తేదీన హెల్త్ క్యాంపులను పకడ్బందీగా నిర్వహించాలని వైద్యాధికారులను ఆదేశించారు.

ప్రజా సమస్యల పరిష్కార వేదికలో కొన్ని వినతులు
1)కోవెలకుంట్ల మండలం సౌదరిదిన్నె గ్రామ నివాసితుడు మర్రిబోయిన గంగరాజు తనకు 90% వికలాంగుల సర్టిఫికెట్ వుందని.... తాను ఇంటర్మీడియట్ వరకు చదువుకున్నానని, ఉద్యోగం లేదా వ్యాపారం చేసుకునేందుకు ఉపాధి అవకాశం కల్పించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కు దరఖాస్తు సమర్పించుకున్నారు.
2) నంద్యాల పట్టణ ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘ సమాఖ్య నాయకులు (ఫ్యాప్టో) జిపిఎస్ విధానాన్ని మంత్రిమండలిలో ఏకపక్షంగా ఆమోదించారని.... దాన్ని రద్దుచేసి జిపిఎస్ వల్ల ఉద్యోగులకు కలిగే నష్టాలను నివారించాలని జిల్లా కలెక్టర్ ను కోరుతూ దరఖాస్తు సమర్పించుకున్నారు.
3) నంద్యాల మండలము రాయమల్పూరు గ్రామ కాపరుస్తురాలు కృష్ణమ్మ తాను ఎస్సీ కులానికి చెందిన దాననని... గత 30 సంవత్సరాల నుండి సీలింగ్ భూమి సర్వే నంబర్ 9 లో 50 సెంట్లు అనుభవంలో ఉన్నానని... సదరు భూమికి సంబంధించి పట్టాదారు పాస్ పుస్తకం ఇవ్వాలని కోరుతూ కలెక్టర్ కు దరఖాస్తు సమర్పించుకున్నారు.

ఇంకా ఈ కార్యక్రమంలో 214 మంది అర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్ కు అర్జీలు సమర్పించారు. ఈ సమస్యలన్నీ వితిన్ ఎస్-ఎల్ఏ లోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. అంతకుముందు ఈ నెల 27వ తేదీ ప్రపంచ పర్యాటక దినోత్సవ సందర్భంగా ట్రావెల్ ఫర్ లైఫ్ ప్రతిజ్ఞ జిల్లా అధికారులతో చేయించారు. అంతరం ఈనెల 30 తేదీ బనగానపల్లెలో నిర్వహించే స్కిల్ డెవలప్మెంట్ అండ్ ట్రైనింగ్ జాబ్ మేళా పోస్టర్ ను కలెక్టర్ ఆవిష్కరించారు. జిల్లా రెవెన్యూ అధికారి పుల్లయ్య, జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈవో సుబ్బారెడ్డి, అన్ని శాఖల జిల్లాధికారులు పాల్గొన్నారు



# దళిత రక్షణ యాత్ర ప్రారంభం.

ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 25:
నంద్యాల జిల్లా కేంద్రంలో బైటి పేట దళిత కాలనీలో కెవిపిఎస్ మరియు వ్యవసాయ కార్మిక సంఘం సంఘాల ఆధ్వర్యంలో దళిత రక్షణ యాత్ర ప్రారంభించడం జరిగింది.
ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం సుధాకర్, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షురాలు కే రంగమ్మ మాట్లాడుతూ రాజ్యాంగం ప్రకారం దళితులకు ఉన్నటువంటి చట్టాలను సక్రమంగా అమలు చేయాలని ,భూమిలేని ప్రతి పేద వాళ్లకు రెండు ఎకరాల భూమిని పంచాలని ,సబ్ ప్లాన్ చట్టం అమలు చేయాలని, ఎస్సీ ఎస్టీ కేసును నిర్వీర్యం కాకుండా సక్రమంగా అమలు చేయాలని, ఎస్సీ కార్పొరేషన్ లో ఉన్న 26 రకాల పథకాలు అమలు చేయాలని, దళితులకు కరెంటు 200 యూనిట్లు నుండి 300 వరకు ఉచిత విద్యుత్ అందించాలని, ఈనెల 29 తేదీన విజయవాడలో మహా ధర్నా నిర్వహించడం జరుగుతుందన్నారు .దానిని జయప్రదం చేయాలని కరపత్ర రూపంలో ప్రజలను చైతన్యం చేసుకుంటూ జిల్లా వ్యాప్తంగా జీపు జాత నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు డేవిడ్, సుబ్బయ్య, సుబ్బరాయుడు, కెవిపిఎస్ జిల్లా నాయకులు జయమ్మ మరియు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఘనంగా జరిగిన "సిరతూల్ నబీ" ప్రోగ్రామ్.

-విద్యార్థులలో విద్యతో పాటు నైతికవిలువలు పెంపొందించాలి. - సమద్



ఆంధ్ర ప్రగతి నంద్యాల రూరల్ సెప్టెంబర్ 25:
ఉర్దు సాహిత్య కమిటీ "కార్వానె ఉర్దూ" ఆధ్వర్యంలో ,అధ్యక్షుడు అబ్దుల్ సమద్ గారి అధ్యక్షన అయ్యాలురు ప్రాధమికోన్నత ఉర్దూ పాఠశాల లో "సీరతూన్నబీ జల్సా" ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా నంద్యాల మండల స్థాయిలో ఉర్దూ విధ్యార్థుల మద్యం "నాతీయ ముఖాబీల" ఉర్దూ పద్యం,గేయ పోటీలు నిర్వహించారు.ఈ సందర్భంగా అబ్దుల్ సమద్ మాట్లాడుతూ విద్యార్థులల లో చదువుతొ పాటు నైతిక విలువలు పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు అమలు చేయడం అవసరం అన్నారు. పోటీలో విద్యార్థిని విద్యార్థులు మధురంగా తమ గేయాలు వినిపించారు. అనంతరం గెలుపొందిన వారికి బహుమతులు, ప్రశంస పత్రాలు, మెడల్ అందచేశారు. ఈ కార్యక్రమంలో నూర్ జహాన్,షమీమ్ బాను, ఫర్హీన్ భాను, హసీన బేగంలు న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సి అబ్దుల్ అజీజ్, ఉపాధ్యాయులు నజీర్, కరీముల్లాహ, అఖిల భాను, నాసిర, తదితరులు పాల్గొన్నారు.
అబ్దుల్ ఆజీజ్

# డోన్ లో కేంద్రీయ విద్యాలయంపర్వాటుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన కేంద్ర ప్రభుత్వం.

–ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి కృషితో చొరవ చూపనున్న కేంద్రం.

ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 25:
ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ కృషితో దశాబ్దాల తర్వాత డోన్ మండలానికి జిల్లా స్థాయిలో ప్రత్యేక గుర్తింపు లభించింది. ప్రతిష్టాత్మకమైన కేంద్రీయ విద్యాలయాన్ని డోన్ పట్టణంలో ఏర్పాటు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. డోన్ పట్టణంలో కేంద్రీయ విద్యాలయం ఏర్పాటుకు బుధవారం నాడు కేంద్ర ఆర్థిక వ్యవహారాలు కమిటీ ఆమోదం తెలిపింది. ఉచితంగా స్థలం,తరగతుల ప్రారంభానికి తాత్కాలిక వసతులు కల్పించేందుకు ముందుకు వచ్చే ప్రతిపాదనలను ఆమోదిస్తూ కేంద్ర ఆర్థిక శాఖలోని ఎక్స్ పెండిచర్ విభాగం డిప్యూటీ డైరెక్టర్ జనరల్ హేమ జైస్వాల్ పేరు మీద అందుకు సంబంధించిన మార్గదర్శకాలు వెలువడ్డాయి. దానిలో భాగంగా ఆంధ్రప్రదేశ్ లో మొత్తం 8 కేంద్రీయ విద్యాలయాలకు అనుమతి లభించింది. నంద్యాల జిల్లాలోని డోన్ ,అనకాపల్లి జిల్లాలోని అనకాపల్లి, చిత్తూరు జిల్లా మదనపల్లె మండలంలోని వలసలపల్లె గ్రామం, గుంటూరు జిల్లా మాచర్ల మండలం పాలసముద్రం గ్రామం, కృష్ణా జిల్లా నందిగామ, గుంటూరు జిల్లా నరసరావు పేట డివిజన్ కేంద్రంగా రొంపిచర్ల, ఏలూరు జిల్లా నూజివీడు ప్రాంతాలకు కేంద్ర ప్రభుత్వం విద్యాలయాలను మంజూరు చేసింది. ఇప్పటికే ఆయా గ్రామాల పరిధిలో స్థల సేకరణ పూర్తయింది. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల పిల్లలతో పాటు స్థానిక విద్యార్థులు వేలాది మంది



సీబీఎస్ఈలో ఉన్నత చదువులు చదువుకునే అవకాశం కల్పించిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చొరవ పట్ల రాష్ట్ర ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# స్మశాన వాటికకు స్థలం కేటాయించాలి.

- మృతదేహాన్ని తీసుకెళ్లే దారిలో గిరిజనుల అవస్థలు - భుజం పైకి మృతదేహాన్ని వాగులో మోసుకెల్తే భుజం వరకు నీరు

-పట్టించుకోని వెలుగోడు తహసిల్దార్. స్పందనలో జిల్లా కలెక్టర్ ను కలిసి గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలపై వినతిపత్రం అందజేసిన జిపిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్

ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 25:
వెలుగోడు మండలం జమ్మి నగర్ తండాలో 40 సంవత్సరాలుగా నివసిస్తున్న గిరిజనులకు స్మశాన వాటికకు స్థలం కేటాయించి, గిరిజన అభ్యున్నతికి కృషి చేయాలని జిపిఎస్ రాష్ట్ర అధ్యక్షులు రాజు నాయక్ అన్నారు.సోమవారం జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమంలో నంద్యాల జిల్లా కలెక్టర్ గారిని కలిసి గిరిజన ప్రాంతాల్లో, తండాల్లో, ఎస్టి గ్రామాల్లో నివసిస్తున్న గిరిజనులకు స్మశాన వాటిక స్థలం ఏర్పాటు చేయాలని కలెక్టర్ను కోరారు. ఈ సందర్భంగా రాజు నాయక్ మాట్లాడుతూ వెలుగోడు మండలం జమ్మి నగర్ తండాలో పూర్వం నుండి దాదాపు 40 సంవత్సరాల పైబడి తండావాసులు నివసిస్తున్నారని, ఎవరైనా మృతి చెందితే పూడ్చడానికి కూడా ఏక్కడ వీలు లేకుండా ఉందన్నారు అదేవిధంగా గిరిజనులు మృతిచెందితే దహన సంస్కరణ చేయడానికి గాలేరు నది దాటి వెళ్లాల్సిందే, మృతదేహాన్ని తీసుకొని గాలేరు నది లో నుంచి నడుచుకుంటూ పోతున్నామని, భుజం వరకు నీళ్లు తగలడంతో ఆ తండావాసులు నరకయాతన అనుభవిస్తూ తీవ్ర అవస్థలు పడుతున్నారని అన్నారు. ఇప్పటికే ఎన్నో మార్లు తాసిల్దార్ కు మొరపెట్టుకున్న పట్టించుకోకపోగా కనీసం గిరిజన సమస్యలపై నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు. జమ్మి నగర్ తండా సమస్యపై కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. మృతదేహాన్ని తీసుకెళ్లే గాలేరు నదిలో వంతెన వేసి కల్వర్టు ఏర్పాటు చేయాలని కలెక్టర్ ను విన్నవించారు. మృతదేహాన్ని తీసుకొని వాగు దాటాలంటే భుజం వరకు నీరు తగులుతుందన్నారు.ఈ సమస్యను త్వరగా పరిష్కరించాలని జిపిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్ కోరారు.



# పేద ప్రజల దేవునికి అభినందనల వెల్లువ.







ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 25:
అనేక సంవత్సరాలుగా పేద ప్రజల కోసం అలుపెరుగని పోరాటాలు చేస్తూ పేద ప్రజల పాలిట ఆయన దేవుడయ్యారు. దేవాలయానికి వెళ్లి దేవు దేవునికి సమస్య చెబితే తీరుస్తాడో లేదో తెలియదు కానీ ఆయన కార్యాలయానికి వెళ్లి ప్రజలు సమస్య చెబితే వారికి అండగా ఉంటానని భరోసా ఇస్తూ వారి కి న్యాయం జరిగేంత వరకు కృషి చేస్తాడని అందువల్లనే ఆయన పేద ప్రజల పాలిట దేవుడయ్యారు ఆయన ఎవరో కాదు నంద్యాల పట్టణంలోని నవజ్యోతి హ్యూమన్ రైట్స్ అధినేత బాలు అలియాస్ పల్లా బాల మద్దిలేటి వివరాల్లోకి వెళితే బొగ్గులైన్ మరియు ఇస్లాంపేట పేద ప్రజల ఇల్లులను వారికే రిజిస్టర్ చేయాలని పేద ప్రజల కోసం భారతదేశ రాజధాని అయిన ఢిల్లీకి వెళ్లి బొగ్గు లైను మరియు ఇస్లాంపేట ప్రాంతంలో అనేక సంవత్సరాలుగా ప్రజలు నివసిస్తున్న ఇళ్లను ఖాళీ చేయాలంటూ ఇటీవల అధికారులు బలవంతం చేయడంతో తక్షణమే ఈ సమస్యను రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము, భారతదేశ ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర రెవెన్యూ శాఖ మంత్రి, జాతీయ మానవ హక్కుల కమిషన్ మరియు భారతదేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసి నంద్యాల పట్టణంలోని బొగ్గుల మరియు ఇస్లాంపేట ప్రజలకు నేనున్నానంటూ అండగా నిలబడి న్యాయం కోసం పోరాడి ఢిల్లీ నుంచి నంద్యాలకు విచ్చేసిన సందర్భంగా నవజ్యోతి హ్యూమన్ రైట్స్ అధినేత పల్ల బాల మద్దిలేటి అలియాస్ బాలుకు బొగ్గులేని మరియు ఇస్లాంపేట ప్రజలు పెద్ద ఎత్తున ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా నవజ్యోతి హ్యూమన్ రైట్స్ అధినేత శ్రీ పళ్ళ బాలమదిలేటి మాట్లాడుతూ... త్వరలో బొగ్గులేని మరియు ఇస్లాంపేట లలో నివసిస్తున్న పేద ప్రజలు వారి ఇల్లులు వారికే రిజిస్టర్లు అవుతాయి అని కావున ప్రజలు ఈ విషయాన్ని గమనించి ఇలాంటి ఆత్మహత్యలు చేసుకోకుండా ఇక ఎలాంటి అగాయితలకు పాల్పడకుండా ధైర్యంగా ఎదిరించి పోరాడాలన్నారు. అదేవిధంగా ప్రజలందరూ చట్టాన్ని గౌరవించాలని మీ తరఫున పోరాటానికి నా ఊపిరి ఉన్నంతవరకు నవజ్యోతి హ్యూమన్ రైట్స్ ఎల్లప్పుడు మీకు అండగా ఉంటూ మీకోసం పనిచేస్తుందని మీడియా ముఖంగా తెలిపారు




## ఘనంగా ప్రపంచ ఫార్మసిస్ట్ ల దినోత్సవం.



ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 25:
నంద్యాల కర్నూల్ జిల్లా ఫార్మసిస్ట్ ల ఆధ్వర్యము లో నంద్యాలలోని ప్రథమ నంది వద్ద గల వైస్సార్ కల్యాణ మండపము నందు ఏర్పాటు చేసుకున్నారు. ఈ సమావేశము నకు జిల్లాలోని ఫార్మాసిస్టులు, మరియు శాంతి రామ్, ప్రభాత్ ఫార్మసీ కాలేజ్ ఫార్మాసీ విద్యార్థులు ప్రిన్సిపల్స్ మరియు వారి అధ్యాపకులు హాజరై తమ సందేశాలు ఇచ్చారు. జిల్లా ప్రధాన కార్యదర్శి యం భాస్కర్ మాట్లాడుతూ గ్రామా ఆరోగ్యకేంద్రాలు ఏర్పాటు చేసి , అందులో ఒక ఏఎన్ఎం ఎంఎల్ హెచ్పి లను నియమించి ప్రజల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపదము యావత్ భారత్ దేశము మన రాష్ట్రము వైపు చూస్తున్నారు. అలాగే వారి పాటు ఒక ఫార్మసిస్ట్ ను గ్రామా ఫార్మసీ ఆఫీసర్ గా, మండలానికి ఒక గ్రేడ్ 1 ఫార్మసిస్ట్, మునిసిపల్ పరిధిలోని పట్టణ ఆరోగ్య కేంద్రాల మందుల పర్యవేక్షణకు ఒక గ్రేడ్ 1ఫార్మసిస్ట్ ను నియమించి మందుల సక్రమ నిర్వహణకు కాదు ప్రభుత్వ డబ్బులు కూడా ఆదా అవుతాయి. ఎందుకంటె ఫార్మసిస్ట్ ద్వారా నిలువ మరియు డిస్పెన్సింగ్ సరియిన క్రమము లో నిర్వర్తిస్తాడు కాబట్టి. అలాగే కొత్తగా ఏర్పాటైన జిల్లా లో జిల్లావైద్యాధికారి కార్యాలయం లో ఫార్మసిస్ట్ లను నియమించాలని కోరారు. ఈసమావేశమునకు ఉమ్మడి జిల్లాల అధ్యక్షులు, రమేష్, రంగస్వామి, ప్రధాన కార్యదర్శి రాజేష్, సుబ్బారావు, తిమ్మాప్ప పాల్గొని ఫార్మసిస్ట్ సమస్యలపై మాట్లాడారు.

## ఏఐటీయూసీ నాయకుల అరెస్టు సిగ్గుచేటు.



ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 25:
ఏఐటీయూసీ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా అంగన్వాడి మరియు మధ్యాహ్న భోజన వర్కర్స్ సమస్యలపై ఈరోజు విజయవాడలో ధర్నా చేయడానికి కార్మికులు మరియు ఏఐటీయూసీ నాయకులు వెళుతుంటే ప్రభుత్వం దుర్మార్గమైన చర్యలతో వారిని అరెస్ట్ చేసి ధర్నాకు వెళ్లకుండా ఆపడం హిట్లర్ పరిపాలన ప్రతిబిం ఇస్తుంది కావున ఇకనైనా జగన్మోహన్ రెడ్డి ఇలాంటి అక్రమరస్లు ఆపకపోతే 2024 ఎన్నికల్లో కార్మికులు బుద్ధి చెప్తారని చెప్పేసి ఏఐటీయూసీనాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా ఆర్గనైజేషన్ సెక్రటరీ డి శివ బాలకృష్ణ నంద్యాల పట్టణ కార్యదర్శి డి శ్రీనివాసులు హాజరై మాట్లాడుతూ మాట్లాడుతూ ఈరోజు అధికారంలోకి రాకముందు పాదయాత్రలో కాంట్రాక్ట్ కార్మికుల పర్మిట్ చేస్తా అని చెప్పి ఉపన్యాసాలు ఇచ్చి ఈరోజు కార్మికుల జీవితాలతో చెలగాటమాడుతూ సమస్యల పైన పోరాడడానికి వస్తున్న కార్మికులను వారిపై ఉక్కు పాదం మోపుతూ సమస్య ఎక్కడ ఉంటే అక్కడికి వెళ్లకుండా వారిపైన హిట్లర్ పరిపాలనగా వ్యవహరిస్తున్న ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ఇకనైనా మీ పరిపాలన ఆలోచించి కళ్ళు తెరవాలని లేని పక్షంలో రాబోయే కాలన కార్మిక సంఘం కార్మికులలో కదం తొక్కి అవసరమైతే మరో ప్రపంచ యుద్ధం ప్రకటించాల్సిన అవసరము ఆసన్నం ఎంతైనా ఉందని ఏఐటీయూసీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ జిల్లా కార్యదర్శి ఎం రవికుమార్ మరియు పట్టణ నాయకులు ప్రతాప్ లక్ష్మయ్య రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## డాక్టరేట్ పొందిన పుష్పలతను అభినందించినచైర్మన్ మిద్దె శాంతి రాముడు.

ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 25:



నంద్యాల వాసి కె. పుష్పలత మేనేజ్మెంట్ విభాగంలో డాక్టరేట్ లభించడం పట్ల ఆర్ జి యం ఇంజినీరింగ్ కళాశాల చైర్మెన్ మిద్దె శాంతి రాముడు అభినందనలు తెలిపారు. పాణ్యం మండలం నెరవాడ సమీపంలో ఉన్న ఆర్ జి యం ఇంజినీరింగ్ కళాశాలలో మేనేజ్మెంట్ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పని చేస్తున్న కె.పుష్పలతకు అనంతపురం జె.ఎన్.టి.యు వారు 25వ తేది.సోమవారం డాక్టరేట్ ప్రధానం చేశారు. బ్యాంకు అస్సూరెన్స్ సంభందించి ప్రొఫెసర్' 3 మల్లి కార్జువ మరియు ప్రొఫెసర్. టి. నారాయణరెడ్డి పర్యవేక్షణలో"బ్యాంక్ అస్సురెన్స్ ఇన్ ఇండియా– ఎస్టడీ ఆన్ ఇష్యూస్ అండ్ ఛాలెంజెస్ విత్ స్పెషల్ రెఫరెన్స్ టు వస్పేట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్" మీద చేసిన పరిశోధనకు గాను కె. పుష్పలత అనంతపురం జె. ఎన్. టి.యు విశ్వవిద్యాలయం వారు మేనేజ్ మెంట్ విభాగంలో డాక్టరేట్ అందజెసారు. డాక్టరేట్ అందుకున్న కె.పుష్పలతను కళాశాల చైర్మెన్ శాంతి రాముడు తో పాటు డైరెక్టర్ అశోక్ కుమార్, ప్రిన్సిపాల్ జయచంద్రప్రసాద్ అధ్యాపకులు అభినందించారు.



## ఇది ప్రజాస్వామ్యమా? పోలీస్ రాజ్యమా ?

ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 25:
అంగన్వాడీ వర్కర్స్, మిడే మీల్స్ వర్కర్స్ వేతనాలు పెంచాలని ఈరోజు విజయవాడలో కార్మిక సంఘాల నాయకులు వర్కర్స్ ధర్నా చేయడానికి వెళ్లిన ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఓబులేసు,రవీంద్రనాథ్,లలితమ్మ,రమేష్,సుగుణవ మ్మ,తో పాటు ఇత్తర కార్మిక సంఘాల నాయకులు ను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లో పెట్టడాన్ని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పి. సుంకయ్య ఏఐటీయూసీ అధ్యక్షులు ఏపీ జిఎస్ జిల్లా కార్యదర్శి మోట రాముడు సిపిఐ మండల కార్యదర్శి పులీషేకర్,వెంకటేష్ ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షులు అన్వర్, తీవ్రంగా ఖండిస్తూ డోన్ పాత బస్టాండ్ సెంటర్లో ధర్నా చేయడం జరిగింది.

అనంతరం సుంకయ్య మాట్లాడుతూ గత 3రోజుల నుండి కార్మిక సంఘాల నాయకులు ఇంటిదగ్గర కు పోలీస్ లను పంపి పోలీస్ స్టేషన్ కు తీసుకొచ్చి నోటీస్ ఇచ్చి నిర్బందించడం ప్రభుత్వం చేతగానితనం

సమస్యలు పరిష్కరించకుండా అసెంబ్లీలో ప్రజా సమస్యలు చర్చ జరపకుండా స్కీమ్ వర్కర్స్ వేతనాలు పెంచే ప్రకటన చేయకపోతే ప్రభుత్వం పతనం కాయం అని హెచ్చరించారు ఈ ధర్నా లో భాస్కర్,శ్రీను, కార్మికులు పాల్గొన్నారు.

## ప్రభాత్ ఫార్మసీ కాలేజీలో రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో స్వచ్ఛంద రక్తదాన శిబిరం.



ఆంధ్ర ప్రగతి బండి ఆత్మకూరు సెప్టెంబర్ 25:
నంద్యాల జిల్లాలోని బండి ఆత్మకూరు మండలం కోడూరు గ్రామ శివారులో ప్రభాత్ ఫార్మసీ కళాశాలలో ఫార్మసిస్ట్ దినోత్సవం సందర్భంగా స్వచ్ఛంద రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అదనపు అధికారి ని డాక్టర్ శారదాబాయి, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నంద్యాల జిల్లా వైస్ చైర్మన్ మారుతి కుమార్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ప్రభాస్ ఫార్మసీ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్. రాఘవ సారథి, అధ్యాపకులు చాంద్ భాష, వెంకట రమణ, మహబూబ్ బాష మరియు ఇతర అధ్యాపకుల బృందం మరియు బి. పార్మసీ విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దాదాపు 25 మంది ఫార్మసీ విద్యార్థులు స్వచ్ఛంద రక్తదానం చేయడం జరిగింది. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కర్నూల్ బ్లడ్ బ్యాంక్ సిబ్బంది ఈ కార్యక్రమంలో సేవలందించారు. అడిషనల్ డిఎంహెచ్వో డాక్టర్ శారదాబాయి, మారుతి కుమార్ ప్రశంస పత్రాలు అందజేశారు

## ఓర్వకల్లును కరువు మండలంగా ప్రకటించాలి.

ఆంధ్ర ప్రగతి ఓర్వకల్లు సెప్టెంబర్ 25:
ఏపీ రైతు సంఘం వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని ఏపీ రైతు సంఘం మండల సహాయ కార్యదర్శి ఎస్ మధుసూదన్ అధ్యక్షతన ఎమ్మార్వో కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం చేసి తాసిల్దార్ శివప్రసాద్ రెడ్డి కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సంవత్సరం వర్షాలు బాగా పడి పంటలు బాగా పండుతాయని గత సంవత్సరం చేసిన అప్పులు తీరుతాయని రైతులు ఆశించారు అయితే జూన్ జూలై నెలలో చెదురు ముదురు వర్షాలు పడటంతో రైతులు పత్తి కంది మొక్కజొన్న ఆముదం ఉల్లి వివిధ రకాల పంటలను సాగు చేశారు. అయితే వర్షం ముఖం చాటేసి జూలై ఆగస్టు నెలలో అత్యల్పంగా నమోదయింది. దీనివల్ల పంటలు ఎండిపోయే దిశగా ఉండగా మళ్లీ సెప్టెంబర్ లో కొద్దిపాటి వర్షం పడింది దీంతో పంటలు పెరగక ఎదుగుదల లేక వేసిన మొక్కలు వేసినట్లు కొన్ని ఎండిపోయి పాశేశారని బోర్ల కింద అరకొర దిగుబడి వచ్చిన గిట్టుబాటు ధర రావడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు వర్షా బావ పరిస్థితి వల్ల పూర్తిగా రైతంగం నష్టపోయిందని ఎకరాకు 40 నుండి 50 వేల దాకా ఖర్చు చేసి తీవ్రంగా దెబ్బ తిన్నారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం తక్షణమే మండలాన్ని కరువు మండలంగా ప్రకటించి ఎకరాకు 50 వేల రూపాయలు నష్టపరిహారం ఇచ్చి సహాయక చర్యలు చేపట్టాలి మరియు ప్రత్యామ్నాయ పంటలు వేసుకునేందుకు విత్తనాలు ఎరువులు ఫ్రీగా ఇవ్వాలని రైతు కౌలు రైతుల రుణాలను మాఫీ చేయాలని గ్రామాల్లో ఉపాధి హామీ పనులను తక్షణమే ప్రారంభించి 200 రోజులు పనులు 600 వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో రైతు వ్యవసాయ కార్మిక సంఘాల నాయకులు మాసం భాష ఆకుల మధు బుజ్జన్న ఆంజనేయులు రోషన్న హమాలి నాయకులు ఎల రాజు తదితరులు పాల్గొన్నారు.




## స్పందన అర్జీదారులకు రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం.

ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 25:
ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా ప్రెసిడెంట్ కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతి సోమవారము స్పందన అర్జీదారులకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్న విషయం తెలిసిందే అందులో భాగంగా ఈరోజు రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా ప్రధాన కార్యదర్శి మరియు జిల్లా కోపరేటివ్ అధికారి వెంకటసుబ్బయ్య , సిపిఓ వేణుగోపాల్, ఆర్ అండ్ బీ సూపరిండెంట్ శ్రీధర్ రెడ్డి తదితరులు ముఖ్య అతిథులుగా హాజరై 200 మంది స్పందన అర్జీదారులకు అన్నం పంపిణీ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.
ఈ కార్యక్రమంలో ఎస్ బి సి సి డిస్టిక్ కోఆర్డినేటర్ విజయకుమార్ గారు , రెడ్ క్రాస్ డిఎఫ్ఓ రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# చంద్రబాబు అక్రమ అరెస్ట్ కు నిరసనగా భూమాఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు.

- 13 వ రోజు దీక్షల్లో పాల్గొన్న ఆర్యవైశ్య సంఘం నాయకులు. - దీక్షలకు సంఘీభావం తెలిపిన మాజీ మంత్రి ఫరూక్. -టీడీపీనంద్యాల జిల్లా అధ్యక్షుడు మల్లెల రాజశేఖర్.







ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 25:
మాజీ ముఖ్యమంత్రి, టిడిపి అధినేత చంద్రబాబునాయుడు అక్రమ అరెస్ట్ కు నిరసనగా మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న రిలే నిరాహార దీక్షలు 13 వ రోజుకు చేరుకున్నాయి. ఎమ్మార్వో కార్యాలయం ఎదురుగా సాగుతున్న దీక్షల్లో 13 వ రోజు సోమవారం ఆర్యవైశ్య సంఘం నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున ధీక్షలో పాల్గొన్నారు.
13వ రోజు రిలే నిరాహారదీక్ష ను ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానంద రెడ్డి మాట్లాడుతూ...
బాబుకి మద్దతుగా13 వ రోజు ధీక్షలో కూర్చున్న ఆర్యవైశ్య పెద్దలకి,సభ్యులకి ధన్యవాదాలు తెలియజేసారు. మనమంతా అనుకున్నాము చంద్రబాబు బయటకి వస్తారు అని అందరూ ఆశభవంతో ఉన్నాము, కానీ జగన్ మోహన్ రెడ్డి వ్యవస్థలను అంత కూడా మేనేజ్ చేసి ఇంకా బాబుని
ఇబ్బంది పెట్టాలనే ఉదేశ్యంతో,కక్షపురితంగానే ఆయనని బయటికి రాకుండా చేసారని అందరూ భావిస్తున్నారు. అలాగే ఈరోజు సుప్రీంకోర్టు లో ట్రై చేస్తున్నారు ఈరోజు బయటికి వస్తారని మనకి పాజిటివ్ గా వస్తుందని అందరంబావిస్తున్నాము. ఇప్పుడు ప్రతి గ్రామ గ్రామాలనుంచి ప్రతి ఒక్క కార్యకర్త చంద్రబాబు నాయుడు కి సపోర్ట్ గా మేమంతా ఉన్నామని ముఖ్యం గా మహిళలు కూడా రోడ్ల పైకి వచ్చి బాబు కి సపోర్ట్ తెలియజేస్తున్నారు. చంద్రబాబు చేసిన మంచి పనులు కూడా ఆఫీస్ లల్లోఉద్యోగులు,ఇండ్లలో మహిళలు, చంద్రబాబు నాయుడు వల్ల లబ్ది పొందిన ప్రతి ఒక్కరు స్వచ్చందంగా ఆయాణచేసిన అభివృద్ధి, మంచిపనుల గురుంచి చెప్పడం జరుగుతావుంది. మన రాష్ట్రం ఈరోజు బాగుపడింది అంటే ఐటీ కంపెనీ ను గాని యువతకు ఉద్యోగ అవకాశాలు వచ్చాయి అంటే అది నారా చంద్రబాబు నాయుడు వల్లే, కియా, సెల్ ఖాన్, కంపెనీ లు మన రాష్ట్రానికి వచ్చాయి అంటే లక్ష ల మంది యువతకి ఉద్యోగ అవకాశాలు వచ్చాయి అంటే చంద్రబాబు నాయుడు గారి కృషివల్లనే అని,మళ్ళీ నారా చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రి చేసుకొని రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా తీసుకొని పోవాలని తెలియజేసారు.
నంద్యాల జిల్లా వాణిజ్య విభాగం కార్యదర్శి వినయ్ నేతృత్వంలో ఈరోజు ధీక్షలో కూర్చున్న ఆర్యవైశ్య సంఘం నాయకులు సముద్రాల సూరయ్య, నేరేళ్ల వీరయ్య, మాలేపటి రాజా శేఖర్, కాల్వ విజయ శేఖర్, నేరేళ్ల అశోక్, బద్రి శెట్టి రవి కుమార్, అజయ్ గాంధీ, ఆరవేటి రవి కుమార్, గెలివి విజయ శేఖర్, సెగు శ్రీను,రాజాశేఖర్,సుబ్బయ్య,సుధాకర్,అశోక్, సురేష్,పార్థసారధి గుప్తా,నాగ దిలీప్,కళ్యాణ్ కుమార్,శ్రీనాథ్,శివ,ధనుంజయుడు ,సురేష్,జనార్దన్, నారాయణ,రవి, నాగరాజు,హరి,కిరణ్,సునీల్,రామకృష్ణ, ప్రమోద్,సుదీర్,బాలయ్య తదితరులు పాల్గొన్నారు....
టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జిల్లెల శ్రీరాములు,7 హిల్స్ హాస్పిటల్, కాత్యాయని మెడికల్స్ ఓనర్ మారుతి కుమార్ దీక్షకు సంగిభావం తెలిపారు. మరియు ఆర్యవైశ్యలు,నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని దీక్షకు సంగిభావం తెలిపారు. అనంతరం ధీక్షలో కూర్చున్న వారికి నంద్యాల నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానంద రెడ్డి నిమ్మరసం ఇచ్చి దీక్ష ను విరమింపజేశారు.

# చంద్రబాబు సింహంలా బయటకోస్తారు.

-స్కిల్ డెవలప్మెంట్ తో సీఈవోల స్థాయికి ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నామని భువనేశ్వరి తెలిపారు. ట్రస్ట్ ద్వారా వేలాది మందిని చదివిస్తున్నామని గుర్తుచేశారు. చంద్రబాబు ఎప్పుడూ ప్రజలు గురించే ఆలోచిస్తారన్నారు. ఏపీని ఎలా అభివృద్ధి చేయాలని ఆయన ఆలోచించారన్నారు. రాష్ట్ర ప్రజల కోసమే ఆయన జైలుకు వెళ్లారని తెలిపారు. స్కిల్ డెవలప్మెంట్ ద్వారా ఎంతో మంది లబ్దిపొందారని భువనేశ్వరి తెలిపారు. ఐటీ ఉద్యోగులు చంద్రబాబుకు సంఘీభావం తెలిపేందుకు హైదారాబాద్ నుంచి రాజమండ్రికి వస్తే వారిని పోలీసులు అడ్డుకున్నారని ఆరోపించారు. హైదరాబాద్ నుంచి రావడానికి పాస్ పోర్టులు కావాలా? అని ప్రశ్నించారు. స్కిల్ డెవలప్మెంట్ ద్వారా చాలా మంది ఉపాధి పొందారని, సొంతంగా కంపెనీలు పెట్టుకుని సీఈవో స్థాయికి ఎదిగారన్నారు. శాంతియుతంగా ర్యాలీ చేపట్టినా వైసీపీ ప్రభుత్వం భయపడుతుందని భువనేశ్వరి అన్నారు.

-తెలంగాణ నుండి ఏపీకి రావడానికి వీసా కావాలా?
“చంద్రబాబు సింహంలా బయటకొచ్చి ప్రజల కోసం మళ్లీ పని చేస్తారు. బ్రిటిష్ పాలకుల కాలంలో మహాత్మా గాంధీ, సుభాష్ చంద్రబోస్, అల్లూరి సీతారామరాజు లాంటి వ్యక్తులు జైలుకు వెళ్లారు. ఇప్పుడు ఈ ప్రభుత్వంలో చంద్రబాబు ప్రజల కోసం జైలుకు వెళ్లారు. రాష్ట్రం, ప్రజల కోసం కష్టపడటం తప్పా? స్కిల్ డెవలెప్మెంట్ ద్వారా లబ్ది పొందిన వారు ఉన్నత స్థానాల్లో ఉండి లక్షల్లో జీతాలు తీసుకుంటున్నారు. యువత జీవితాలు మార్చడం తప్పా? మా కుటుంబానికి సంఘీభావం తెలిపేందుకు ఐటీ ప్రొఫెషనల్స్ హైదరాబాద్ నుండి రాజమహేంద్రవరం వస్తుంటే పోలీసులు భయపెట్టి ఎక్కడికక్కడ అడ్డుకున్నారు. సెల్ ఫోన్లు కూడా లాక్కున్ని వారి సమాచారం తెలుసుకున్నారు. దీన్ని నేను ఖండిస్తున్నా. తెలంగాణ నుండి ఏపీకి రావడానికి వీసా కావాలా? ప్రజాస్వామ్యం దేశంలో ప్రజలకు ఎక్కడికైనా వెళ్లే హక్కుంది. మహిళలు తలుచుకుంటే ఏదైనా చేయగలరు. ఎప్పుడూ బయటకు రాని మహిళలు చంద్రబాబు కోసం బయటకు వచ్చారు.”– భువనేశ్వరి

-అన్నవరం సత్యనారాయణ స్వామికి ప్రత్యేక పూజలు
జగ్గంపేట నిరసన దీక్షలో పాల్గొనకముందు అన్నవరం సత్యనారాయణస్వామి వారిని నారా భువనేశ్వరి దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజల్లో నందమూరి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దాపురం ఎమ్మెల్యే చిన్నరాజప్ప, మాజీ ఎమ్మెల్యే కొండబాబు, జ్యోతుల నవీన్, ఎన్.ఎస్.వీ.వర్మ, యనమల దివ్య, యనమల కృష్ణుడు, తదితరులు పాల్గొన్నారు.

# ఇలాంటి అరెస్టు ఎన్నడూ చూడలేదు.

14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా చేసిన వ్యక్తి రూ.300 కోట్ల అవినీతికి పాల్పడ్డారని ఆరోపిస్తూ జైల్లో పెట్టారని మండిపడ్డారు. ప్రజా శ్రేయస్సు కోసం ఆయన రూ.లక్షల కోట్ల బడ్జెట్ ఖర్చు చేశారని, అలాంటి వ్యక్తి రూ.330 కోట్ల అవినీతి చేశారని ఆరోపిస్తున్నారని మండిపడ్డారు. చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ యువత రోడ్డెక్కిందని, ఉద్యమాన్ని అణచివేయాలని పోలీసులు చూస్తున్నారని అచ్చెన్న విమర్శించారు. రానున్న ఎన్నికల్లో టీడీపీ విజయం సాధిస్తుందని అచ్చెన్నాయుడు ధీమా వ్యక్తం చేశారు. పలు సర్వేలు కూడా ఇదే విషయాన్ని స్పష్టం చేస్తున్నాయని చెప్పారు. టీడీపీ బలపడుతుండటాన్ని ఓర్వలేక, రాజకీయంగా దెబ్బతీయాలన్న కుట్రతోనే చంద్రబాబును అరెస్టు చేశారని అచ్చెన్న విమర్శించారు. ఏపీలో పరిణామాలను జాతీయ స్థాయిలో తెలియజెప్పేందుకే పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ ఢిల్లీ వెళ్లారని అన్నారు. ఈ క్రమంలో అధికారులు అడిగిన ప్రతి ప్రశ్నకు లాయర్లతో చర్చించి సమాధానం ఇస్తామని పేర్కొన్నారు.

చంద్రబాబుకు కస్టడీ..
రిమాండ్ ఖైదీకి వారానికి రెండు ములాఖత్లు ఉంటాయి. చంద్రబాబుకు గత వారం రెండు ములాఖత్లు ఉన్నా ఒక్కదానినే ఉపయోగించుకున్నారు. అయితే ఈ వారం చంద్రబాబును సీఐడీ కస్టడీలోకి తీసుకోవడం, ఆయన్ను విచారణ చేయడం జరిగింది. ఈ నేపథ్యంలో చంద్రబాబు కుటుంబ సభ్యులు సోమవారం ఆయనతో ములాఖత్ అయ్యారు. ఆయన ఆరోగ్యం గురించి ఆరా తీశారు. ఆయనకు అందుతున్న సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. గత కొద్ది కాలంగా జైలులో చంద్రబాబుకు అందుతున్న సౌకర్యాలపై ఆయన కుటుంబ సభ్యులు, టీడీపీ శ్రేణులు ఆందోళన వ్యక్తం చేశాయి.
జైలులో చంద్రబాబును చంపేందుకు కుట్ర జరుగుతోందని టీడీపీ నేతలు ఆరోపించారు. ఆయన రూములోకి దోమలు వస్తున్నాయని, జైలులో ఓ ఖైదీ డెంగ్యూతో మరణించారని అన్నారు. చంద్రబాబును సైతం ఇదే తరహాలో హతమార్చడానికి కుట్రలు పన్నుతున్నారని ఆరోపించారు. ఈ నేపథ్యంలోనే చంద్రబాబు ఆరోగ్యంపై కుటుంబ సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు. సోమవారం నారా భువనేశ్వరి, నారా బ్రాహ్మిణి, అచ్చెన్నాయుడు, పత్తిపాటి పుల్లారావు చంద్రబాబును కలిశారు.

## అల్ ఇండియా అంబేడ్కర్ యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గా ప్రవీణ్ సంచుల

సంగారెడ్డి)
రంగారెడ్డి జిల్లాలో జరిగిన రాష్ట్ర 5 వ మహాసభ శిక్షణ తరగతిలో పాల్గొన్న ప్రవీణ్ సంచుల జిల్లా కార్యదర్శి గతంలో చేసిన పని విధానం నచ్చి వరుణ్ కుమార్ జాతీయ కోఆర్డినేటర్, రాష్ట్ర అధ్యక్షులు వినయ్ కుమార్, ఉపాధ్యక్షులు రాజు, సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు పంబాల దుర్గాప్రసాద్ ఆలోచన మేరకు ప్రవీణ్ సంచులకు సంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ సందర్భంగాప్రవీణ్ సంచుల మాట్లాడుతూ గతంలో జిల్లాలో అంబేద్కర్ సంఘాలు ఎంత ఐక్యమత్తంగా ఉన్నాయో అంతకు అంతకు రెండు రెట్లుగా ఐక్యమత్యం కోసం గ్రామాల్లో ఉన్న అంబేద్కర్ సంఘం చైతన్యం కోసం అహర్నిశలు పనిచేస్తానని తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో జాతీయ కోఆర్డినేటర్ వరుణ్ కుమార్, ఎస్ ఎన్ మూర్తి, రాష్ట్ర అధ్యక్షులు వినయ్ కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజు, సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు పంబాల దుర్గాప్రసాద్, రాష్ట్ర సహాయ కార్యదర్శి తొండ యాదయ్య, సంగారెడ్డి జిల్లా నాయకులు, రాజు మొగులయ్య, శ్రీకాంత్, ప్రమోద్ , సురేష్, తదితర నాయకులు పాల్గొన్నారు..

## మహిళ సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

ఎద్ద శంకరంపేట) మహిళ సంక్షేమమే ప్రభుత్వం లక్ష్యం అని ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి అన్నారు.సోమవారం మండల కేంద్రంలో మహిళా సమాఖ్య 15 వ వార్షికోత్సవ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలకు మహిళా సంఘాల ద్వారా లబ్ధి చేకూరుతుంది అన్నారు.
ఈ కార్యక్రమంలో ఎంపీపీ జంగం శ్రీనివాస్,జెడ్పీటీసీ విజయరామరాజు,ఎంపీటీసీ వీణ సుభాష్ గౌడ్,బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వేణుగోపాల్ గౌడ్,మండల ఏపీఎం మహిళ సమాఖ్య సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సిద్దేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు

ఝరా సంగం)
శ్రీ జగద్గురు రేవన సిద్దేశ్వర స్వామి దేవాలయం ఈదలపల్లిలో మాతృశ్రీ శివ లీలమ్మ ఆధ్వర్యంలో శ్రావణమాసం మండల పూజ సోమవారం నాడు సమాప్తి లో భాగంగా స్వామివారికి ఏకాదశ రుద్రాభిషేకం లక్ష బిల్వార్చన ముగింపు, అన్నదానం కార్యక్రమాలు నిర్వహించారు. పూజా కార్యక్రమంలో అర్చకులు రేవన సిద్దయ్య స్వామి, బసవేశ్వర్ గ్రామ సర్పంచ్ బసవరాజ్ పటేల్ ఎంపిటిసి శంకర్ పటేల్ సంగమేశ్వర్ లింగం గౌడు నరసింహారెడ్డి గ్రామ పెద్దలు నాగేష్ పాటిల్, వివిధ గ్రామాల భక్తులు దంపతులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి ఉద్యోగుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి- ఆశప్ప

కోహిర్ )
మండల తాసిల్దార్ కార్యాలయం ముందు చేపట్టిన అంగన్వాడి టీచర్లు హెల్పర్ల సమ్మెకు తెలంగాణ జన సమితి పార్టీ జహీరాబాద్ నియోజకవర్గ ఇన్చార్జ్ మొగుడంపల్లి ఆశప్ప మద్దతు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆశప్ప మాట్లాడుతూ అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లను కెసిఆర్ ప్రభుత్వం పరిష్కరించడం లేదని ఆరోపించడం జరిగింది.. ప్రభుత్వము స్పందించకపోతే అంగన్వాడీల ఉద్యమం ఉదృతం చేస్తామని హెచ్చరించారు. తెలంగాణ జన సమితి పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడి న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అష్రాఫ్ అలీ,టి జె ఎస్ మండల అధ్యక్షులు అలిమ్, గోపాల్,పెమ్ కుమార్, లక్ష్మన్, అంబాదాస్, తదితరులు పాల్గొన్నారు.